జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

మోహనశ్రీ

కేసముద్రం, జనవరి 7 : మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మోహనశ్రీ జాతీయ స్థాయి క్రికెట పోటీలకు ఎంపికైంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైంది. ఈ నెల 12 నుంచి గుజరాత్‌లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నది.

జీపీ వర్కర్స్ మహాసభను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 7 : ఈ నెల 21న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజురోజుకూ నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, వాటికి అనుగుణంగా ప్రభుత్వం గ్రామ పంచాయతీ వర్కర్లకు వేతనాలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్, నర్సయ్య, బాలయ్య, ప్రమోద్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: విస్సంపల్లిలో అక్షింతలను గ్రామస్తులకు అందిస్తున్న స్థానికులు

గార్ల: సీతంపేట గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

కనులపండువగా శోభాయాత్ర

బయ్యారంలో రాముడి అక్షింతలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

బయ్యారం, జనవరి 7: అయోధ్య రామ మందిర అంక్షితల శోభాయాత్ర ఆదివారం మండలంలో కనులపండువగా సాగింది. తొలుత కోదండస్వామి ఆలయంలో పూజల అనంతరం మహిళలు, పురుషులు పెద్ద ఎత్తున అంక్షితలతో ఉన్న కలశాలను నెత్తిమీద పెట్టుకొని పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలను పంచిపెట్టారు. జై శ్రీరామ్ .. జై శ్రీరామ్ నామ స్మరణతో వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్, ఆర్ఎస్ఎస్ నాయకులు సోమయ్య, అయోధ్య రామ మందిర ట్రస్ట్ బయ్యారం సభ్యులు ఇంద్రారెడ్డి, గోపయ్య, హనుంతప్రసాద్, వేణు, కోటేశ్వరావు, సతీశ్, గణేశ్, ఉపేంద్రాచారి, శ్రీను, నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతల ఊరేగింపు

ర్యాలీలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

గార్ల: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలు మండలంలోని సీతంపేట గ్రామంలో ఆదివారం భక్తులు ఊరేగించారు. స్వామివారి అక్షింతల కలశాన్ని రామ భక్తులు నెత్తిన ఎత్తుకుని సీతంపేట, కస్నాతండా, మంగళితండా, బండితండా, అంకన్నగూడెం, బదిలీ తండాల్లోని పురవీధుల్లో ఊరేగించారు. భక్తి పాటలకు మహిళలు నృత్యం చేశారు. ఆలయ అర్చకులు యాదగిరిస్వామి, భక్తులు పాల్గొన్నారు.

శ్రీరాముడి అక్షింతల పంపిణీ

చిన్నగూడూరు : అయోధ్య సీతారామస్వామి ఆలయం నుంచి వచ్చిన అక్షింతలను ఆదివారం గ్రామస్తులు ఇంటింటా పంపిణీ చేశారు. అంతకు ముందు స్థానిక ఆలయంలో అక్షింతలతో ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మంగపతిరావు, బొమ్మ వెంకన్న, కుప్పాల శ్రీను, శాగంటి శ్రీను, నవీన్, రామన్న, సాయి, ఉమేశ్, మహేష్, నిరూప పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో పుష్ప పూజ చేస్తున్న భక్తులు

లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పుష్ప, కుంకుమ పూజలు

గార్ల, జనవరి 7: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాల సందర్భంగా గోదా , లక్ష్మి అమ్మవారికి వడ్డె వెంకటేశ్వర్లు, ఈ శ్వరమ్మ, వడ్డె రత్నా కిశోర్, పల్లవి, వడ్డె ఉదయ్‌కుమార్, నాగమణి దంపతులు అమ్మవారికి వస్త్రాలు సమర్పించారు. అనంతరం కుంకుమ పూజ చేశారు. ఈ సందర్భంగా భక్తులు 41సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

ఎస్సై దీపికారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 7 : మానుకోట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన దీపికారెడ్డిని ఆదివారం జంగిలికొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు నలమాస సుధాకర్, గ్రామ ప్రధాన కార్యదర్శి పూజల శ్రీనివాస్, జీ వీరేందర్, కే సంజీవ, ఏ సుమన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు

భావిసమాజ రూపకర్తలు ఉపాధ్యాయులు..

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జనవరి 7: భావి సమాజ రూపకర్తలు ఉపాధ్యాయులేనని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర కీలకమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎల్ వైఆర్ గార్డెన్‌లో ఆదివారం పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీశ్‌రెడ్డి అధ్యక్షతన టీపీటీఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఝాన్సీ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత పాఠశాలల స్థితిగతులను మార్చడానికి ఎన్నారై హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ద్వారా కృషి చేస్తామన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో యశస్వినీరెడ్డి, జాన్సీరాజేందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాము, మండల నోడల్ ఆఫీసర్ బుచ్చయ్య, సంఘాల బాధ్యులు వినోద్ రెడ్డి, మురళీకృష్ణ, నాగరాజు, కిషన్‌నాయక్, నరేందర్, కే శ్రీనివాస్, విప్లవ్‌రెడ్డి, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

దంతాలపల్లి, జనవరి 7 : ఆర్యవైశ్య వాసవీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తల్లడ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల కృష్ణయ్య, కోశాధికారిగా రమేశ్, ఉపాధ్యక్షులుగా నగేశ్, శ్రీనివాస్, శంకర్, కార్యదర్శులుగా సోమయ్య, అనిల్, వంశీ, కార్యవర్గసభ్యులుగా సాయికృష్ణ, శ్రీకాశిక్, స్వప్న, పీఆర్ వోగా శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

దంతాలపల్లి, జనవరి 7 : మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో బాధిత కుటుంబానికి స్వయంసేవా సమితి సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన పంగిడ్ల ఉమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న స్వయంసేవా సమితి సభ్యులు బాధితుడికి రూ. 7వేలు అందజేశారు.

ఆర్థికసాయం అందజేస్తున్న స్వయం సేవా సమితి సభ్యులు

ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వినతి పత్రం అందజేస్తున్న సేవాలాల్ సేన నాయకులు

సేవాలాల్ జయంతి రోజున ప్రభుత్వ సెలవు ప్రకటించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 7 : సేవాలాల్ మహరాజ్ జయంతి రోజు ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న కోరారు. ఆదివారం పట్టణంలోని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి తండాలో ఘనంగా జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గానికి రూ.10లక్షల చొప్పున నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ నందూలాల్ నాయక్, సేవాలాల్ సేన నాయకులు పాల్గొన్నారు.

జేసీ డేవిడ్‌కు వివరాలు తెలుపుతున్న ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి

పకడ్బందీగా ఆన్‌లైన్ ప్రక్రియ

బయ్యారం, జనవరి 7: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ డేవిడ్ అధికారులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. దరఖాస్తుదారుడి పూర్తి వివరాలు తెలిసేలా దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. మండలంలో 15,776 అభయహస్తం, 3,262 ఇతర దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్

డోర్నకల్, జనవరి 7 : డోర్నకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆదివారం ప్రారంభించారు. ఇందుకోసం కార్యాలయంలో పది కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. ఎంపీడీవో చలపతిరావు , ఎంపీవో మీర్జా మున్వర్ బేగ్ ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు.

ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, జనవరి 7 : ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తుల కంప్యూటరీకరణను వేగవంతం చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన గడువులోగా ప్రణాళికాబద్ధంగా ఆన్‌లైన్ చేయాలన్నారు. అవసరమైన చోట అదనంగా కంప్యూటర్లు, ఆపరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ డేవి డ్, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

సేవకు మారుపేరు వాసవీ క్లబ్

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జనవరి 7 : సేవకు మారుపేరు వాసవీ క్లబ్ అని, వాసవ క్లబ్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు యాద నాగేశ్వరరావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని రామా ఉపేందర్ గార్డెన్‌లో నిర్వహించిన క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని పూర్వ అధ్యక్షుడు వజినపల్లి అనిల్‌కుమార్, దీప అధ్యక్షతన నిర్వహించారు. క్లబ్ కేసీజీఎఫ్ నూతన క్లబ్‌తో పాటు అన్నపూర్ణ, వాసవీ క్లబ్ కపుల్స్ పేరిట రెండు నూతన క్లబ్‌లను ఏర్పాటు చేశారు. 2024-2025 వాసవీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా బిజ్జాల అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా చౌడవరపు రాము, కోశాధికారిగా వల్లపు మధు, వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా దారం గాయత్రి, మాడుగుల శివజ్యోతి, కోశాధికారిగా వనమాల మాధవి, వాసవి క్లబ్ కేసీజీఎఫ్ అన్నపూర్ణ అధ్యక్షుడిగా మచ్చ సురేశ్‌తోపాటు నూతన కార్యవర్గాలు ప్రమాణ స్వీకారం చేశాయి. వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గంప సాంబమూర్తి, వైస్ గవర్నర్ శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ దొడ్డ మోహన్‌రావు, మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్, గార్లపాటి సంతోష్‌కుమార్, డిస్ట్రిక్ట్ మల్టిపుల్ గవర్నర్ రవ్వగీత, నూతన్‌కుమార్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రతినిధుల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న పూర్వ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, జిల్లా ప్రతినిధులు

16 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కిలోల పటిక పట్టివేత

ముగ్గురిపై కేసు నమోదు

కురవి, జనవరి 7 : మండలంలోని సూదనపల్లి, కందికొండ శివారు ప్రాంతాల్లో 16 క్వింటాళ్ల నల్లబెల్లం,50 కిలోల పటిక పట్టుకున్నట్లు సీరోలు ఎస్సై విజయరామ్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని సూదనపల్లి, కందికొండ శివారు ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ట్రాక్టర్, మోటర్ సైకిల్ అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేశారు. వాటిలో గుడుంబా తయారీకి ఉపయోగించే 16 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 పటిక దొరకకగా పోలీసులు స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

jobs Apply Now!

★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929.
NTW-5683

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559
NTK-317355

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

మహబూబాబాద్ రూరల్, జనవరి 7 : జిల్లా ప్రజాపరిషత్ మందిరంలో సర్వసభ్య సమావేశాన్ని నేడు జడ్పీ చైర్‌పర్సన్ అంగోతు బిందు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జరుగుతుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలు ప్రారంభం

గిర్మాజీపేట, జనవరి 7: పర్‌ఫెక్ట్ పంచ్ కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలను ఆదివారం వరంగల్ రాజశ్రీ గార్డెన్‌లో డాక్టర్ జయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజర్ ఎం రవి, చీఫ్ జడ్జి చంద్రశేఖర్, పోలీస్ అకాడమీ కరాటే కోచ్ సురేశ్, 30 మంది కరాటే మాస్టార్లు, 500 మంది విద్యార్థులు, కాసాని రవీందర్‌యాదవ్, అమర్‌చందు, వినయ్, గౌస్‌పాషా పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం

డోర్నకల్, జనవరి 7: డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1990-1991లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంపటి సీతారాములు, కొత్త రాంబాబు, నాగ లక్ష్మి, అరుణ, రామస్వామి, యూసుఫ్, కృష్ణ, అబ్జల్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

- వేరుశనగలో వాడితే రైతులకు ఎంతో మేలు
- సలహాలు పాటించాలంటున్న ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ

జిప్సంతో అధిక లాభాలు

నర్సింహులపేట, జనవరి 7: వేరుశనగ పంట సాగులో జిప్సం వాడితే అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్‌తో పాటు పైరుకు సరిపోయేంత సున్నం, గంధకం కాయల అభివృద్ధికి, నాణ్యమైన దిగుబడికి కావాలి. ఈ రెండు పోషకాలు వృద్ధి చెందుతున్న ఊడలు, కాయలు అధిక మొత్తంలో గ్రహిస్తాయి. జిప్సంలో 28 శాతం సున్నం, 18 శాతం గంధకం ఉంటాయి. పూత దశలో జిప్సం వాడితే వేరుశనగ గట్టి పడడంతో పాటు అధిక దిగుబడి సాధించవచ్చని ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ తెలిపారు.

కాల్షియం పాత్ర..

వేరుశనగలో నాణ్యమైన కాయలు, అధిక దిగుబడి పొందడానికి అధిక మోతాదులో అవసరమైన మేరకు సున్నం అవసరం. కాయల్లో గింజ పూర్తిగా నిండుకునేలా ఇది దోహదం చేస్తుంది. కాల్షియం అధికంగా ఉండే నేలల్లో వచ్చే దిగుబడిలో గింజ బాగా నిండిన గట్టి కాయలు ఉంటాయి. కాల్షియం. మొక్కల్లో కొన్ని ఎంజైములను ప్రభావితం చేస్తుంది. వేర్ల చివర కాల్షియం ఉండడం వల్ల కొత్త కణాలు ఏర్పడటానికి దోహదం చేస్తుంది. భూమి ఉదజని, ఆమ్ల లక్షణాలను క్రమబద్ధీకరించి మొక్కకు కావాల్సిన పోషక పదార్థాలు లభించేలా చేస్తుంది. అంతేకాకుండా అల్యూమినియం, ఇనుము, మాంగనీసు మొదలగు పోషక పదార్థాల స్థాయి మొక్కకు హాని కలిగించే స్థాయికి చేరకుండా అరికడుతుంది. వేర్ల అభివృద్ధికి తోడ్పడి తద్వారా బెట్టను తట్టుకొనే శక్తిని కలిగిస్తుంది. ఊడలకు శక్తినిచ్చి పెరుగుదలకు ఉపయోగపడుతుంది.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ

కాల్షియం లోప లక్షణాలు

వేరుశనగలో తాలు కాయలు ఎక్కువగా ఉంటాయి. ఆకుల కింది భాగంలో కేంద్రీకరించిన గుంతలు ఏర్పడతాయి. ఆకులు రెండువైపులా పెద్ద మచ్చలు వచ్చి కంచు రంగుకు మారుతుంది. తొడిమ పచ్చగా మారి, మొక్క చివర్లు ఎండిపోయి వేర్లు నత్రజనిని గ్రహించే శక్తి కోల్పోతాయి. కాల్షియం లోపం వల్ల పూత, ఊడల ఉత్పత్తి తగ్గిపోయి దిగుబడి తగ్గిపోతుంది.

మొక్కలు కాల్షియం గ్రహించే విధానం

కాల్షియం మొక్కల్లో వేర్ల నుంచి మొక్కల ఇతర భాగాలకు జైలం కణజాలం ద్వారా ప్రవహిస్తుంది. కాయలు ఉన్న భాగం నుంచి పైకి ప్రవహిస్తుంది. కాయలకు కాల్షియం ఊడలు, అభివృద్ధి చెందే కాయలు నేరుగా భూమి నుంచి గ్రహిస్తాయి. కాబ ట్టి భూమిలో 0-5 సెంటీమీటర్ లభ్యమయ్యేలా చూడాలి.

పంటలో గంధకం పాత్ర..

గంధకం మొక్కల్లో శ్వాసక్రియకు, వేరు పైబుడిపెల అభివృద్ధికి, పత్రహరిత అభివృద్ధికి, వేరువనగ కాలయ రంగు అభివృద్ధికి, ఆకులు ముందే రాలకుండా అరికట్టడం, మొక్కలకు కాయలు (ఊడలకు) గట్టిగా అతుక్కొని ఉండటానికి, నూనె తయారుచేసే ప్రక్రియలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. మొక్కలో తగినంత గంధకం ఉండడం వల్ల మాంసకృత్తులు తయారవడం, ఎంజైములు పనిచేసే సామర్థ్యం పెరిగి మొక్క ధృడంగా ఉంటుంది.

గంధకం లోప లక్షణాలు

గంధకం లోపిస్తే చెట్టు ఆకులు పసుపు పచ్చగా మారుతాయి. లేత ఆకులు చిన్నవిగా, రంగు కోల్పోయి నిటారుగా ఉంటాయి. అయితే ముదురు ఆకులు మాత్రమే ఆకుపచ్చగా ఉంటాయి. పంటకాలంలో సుమారుగా 0.2 శాతం గంధకం వేరుశనగ ఆకుల్లో ఉంటుంది. ఊడలు, కాయల గంధకాన్ని గ్రహిస్తాయి. కాయలు పెరిగే సమయంలో తగినంత గంధకం లభ్యమయ్యేలా చూడాలి. గంధకాన్ని మొక్కలు భూమి నుంచి గాక వాతావరణం నుంచి ఆకులు సల్ఫర్ డై ఆక్సైడ్గా కూడా గ్రహిస్తాయి.

జిప్సం వినియోగించే పద్ధతి..

కాల్షియం, గంధకం లోపం వల్ల వచ్చే లోప లక్షణాలను జిప్సంతో అరికట్టవచ్చు. ఎకరాకు 200 కిలోల జిప్సంను పంట తొలిపూత సమయంలో కలుపు తీసేటప్పుడు, మొక్కల మొదళ్లలో పడేలా వేయాలి. వర్షాభావ పరిస్థితుల్లో జిప్సంను ఊడలు దిగే సమయం, రెండో సారి కలుపుతీసే సమయంలోగా వేయడం వల్ల ఊడలు కాల్షియాన్ని గ్రహించి, కాయలు బాగా నిండుగా ఊరడానికి దోహదం చేస్తుంది.